


నేటి దర్శిని తెలుగు దిన పత్రికలో ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365

WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

PRGI NO: APTEL/26/A5450

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...

ఆంధ్రప్రదేశ్ (క్రిష్ణ) మంగళవారం 07-07-2026 సంపుటి: 01 సంచిక : 3 వెల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని

Andhrapradesh(Krishna) Tuesday, 07-07-2026 Volume :01 Issue: 3 RS: 2 Pages:08 Editor : Katta HimaPavani




Contact Number
9059328777



# మణిపూర్‌లో ఉగ్రదాడి..

- అస్సాం రైఫిల్స్‌కు చెందిన ఇద్దరు జవాన్లు వీరమరణం
- నుంగ్షాంగ్ కాంగ్ ప్రాంతంలో బాంబు దాడులు, కాల్పులు
- రెండు గంటలపాటు కొనసాగిన తీవ్ర కాల్పులు, పేలుళ్లు
- షాంగ్‌షాక్ బెటాలియన్ సిబ్బంది లక్ష్యంగా దాడి జరిగినట్లు సమాచారం

2

మణిపూర్‌లోని ఉఖ్రుల్ జిల్లాలో ఉగ్రవాదులు జరిపిన మెరుపు దాడిలో అస్సాం రైఫిల్స్‌కు చెందిన ఇద్దరు ధీర జవాన్లు వీరమరణం పొందారు. నుంగ్షాంగ్ కాంగ్ ప్రాంతంలో విధులు ముగించుకుని తిరిగి వస్తున్న 40 అస్సాం రైఫిల్స్ (షాంగ్‌షాక్ బెటాలియన్) సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని ముష్కరులు బాంబు దాడులు, కాల్పులకు తెగబడ్డారు. దాదాపు రెండు గంటల పాటు కొనసాగిన ఈ భీకర కాల్పుల్లో మరికొందరు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొనగా, అదనపు బలగాలతో కూంబింగ్ ముమ్మరం చేశారు.



# పీవోకేలో ఉద్యమం ఉధృతం..

- పాక్ ప్రభుత్వానికి జేఏఏసీ 48 గంటల అల్టిమేటం
- డిమాండ్లు నెరవేర్చకుంటే 9న తుది స్పందన చూస్తారని తీవ్ర హెచ్చరిక
- పీవోకేకు రావాలని ఓఐసీ, అంతర్జాతీయ మీడియాకు ఆహ్వానం
- ప్రజలు, ప్రవాస కశ్మీరీలు ఉద్యమంలో పాల్గొనాలని పిలుపు
- మీర్‌పూర్ మహిళల పోరాట స్ఫూర్తికి జేఏఏసీ ప్రశంసలు

న్యూఢిల్లీ :

పాక్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో రాజకీయ దుమారం తీవ్రమవుతున్న తరుణంలో జమ్మూకశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) ఇస్లామాబాద్‌లోని ప్రభుత్వానికి 48 గంటల గడువు విధించింది. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే జూలై 9న "భారీ, తుది స్పందన" ఉంటుందని హెచ్చరించింది. జూలై 9న జరుగబోయే నిరసనలో పీవోకే వ్యాప్తంగా ఉన్న నివాసితులు, కశ్మీరీ ప్రవాసులు పాల్గొనాలని కమిటీ పిలుపునిచ్చింది.పీవోకేలో క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను స్వయంగా పరిశీలించడానికి రావాలని ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ (వోఐసీ), అంతర్జాతీయ మీడియా సంస్థలను జేఏఏసీ అధికారికంగా అభ్యర్థించింది. పూంచ్, మీర్‌పూర్ డివిజన్ల ప్రజలకు

-మిగతా 2లో



# సురక్షిత ఏపీ లక్ష్యంగా పోలీసింగ్

- మాదకద్రవ్యాల ఊసే ఉండొద్దు
- మహిళల భద్రతకు పెద్దపీట
- అమరావతిలో శాంతిభద్రతలపై దృష్టి
- సైబర్ నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు
- ఉన్నతస్థాయి సమీక్షలో హోంమంత్రి అనిత

ఏపీ బ్యూరో

రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళల భద్రత, అమరావతి శాంతిభద్రతలు, సైబర్ నేరాల నియంత్రణ వంటి అంశాలపై మరింత సమర్థవంతంగా పనిచేయాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో కలిసి మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయం నుంచి రాష్ట్ర ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం వర్చువల్ గా నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని పోలీసు రేంజ్ ల పనితీరును ఈ సందర్భంగా ఆమె సమీక్షించారు. సమావేశంలో హోంమంత్రి అనిత రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన, అమరావతి రాజధాని ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణ,

-మిగతా 2 లో


# కొరియాలో లోకేష్ దూకుడు


## ఏపీకి భారీ పెట్టుబడులు.. లక్ష ఉద్యోగాలే లక్ష్యం

- ఆర్టీఐహెచ్‌లో ప్రత్యేక కొరియా డెస్క్, 'పిసి బే' ఏర్పాటు
- విదేశీ స్టార్టప్‌లకు సాఫ్ట్ ల్యాండింగ్ కల్పిస్తామని హామీ
- విద్యుత్ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- దక్షిణ కొరియాలో రాష్ట్ర ఐటీ మంత్రి లోకేష్

ఆంధ్రప్రదేశ్‌కు సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడులు ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దక్షిణ కొరియాలో కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా సియోల్ సెమీకండక్టర్స్ వైస్ ప్రెసిడెంట్ తాయెహ్యాంగ్ లీతో సియోల్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. 2026 నాటికి భారతదేశానికి వచ్చిన మొత్తం విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వచ్చాయని, గత 24 నెలల్లో రాష్ట్రం 240 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించిందని వివరించారు. ఏపీలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ గురించి ఆయన సంస్థ ప్రతినిధులకు వివరించారు.

2





# మాకు భారత్ ఉంది.


- అమెరికా మాత్రమే కాదు.. భారత్ కూడా మా మిత్రదేశమే'
- జేడీ వాన్స్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన నెతన్యాహు
- భారత్ నుంచి అపార మద్దతు లభిస్తోందన్న ఇజ్రాయెల్ ప్రధాని
- ప్రపంచ నేతల మద్దతు తమకు కొనసాగుతోందని వ్యాఖ్య
- అమెరికా--ఇజ్రాయెల్ సంబంధాలపై కొత్త చర్చకు తెర

జెరూసలేం

ఇజ్రాయెల్‌కు ఉన్న ఏకైక శక్తివంతమైన మిత్రదేశం అమెరికా మాత్రమేనంటూ ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యలను ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తోసిపుచ్చారు. 'ఫాక్స్ న్యూస్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ వాన్స్‌తో తనకు మంచి సంబంధాలు ఉన్నప్పటికీ, ఆయన ప్రతి మాటనూ ఏకీభవించనంటూ 'మాకు భారత్ వంటి మరికొన్ని మిత్రదేశాలు ఉన్నాయని, 140 కోట్ల జనాభా కలిగిన ఆ చిన్న దేశం(వ్యంగ్య ధోరణిలో) నుంచి మాకు అపారమైన మద్దతు లభిస్తున్నది' అని అన్నారు.స్వదేశీ రాజకీయ ఒత్తిళ్ల

-మిగతా 2 లో

# దక్షిణ పసిఫిక్‌లో బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిన చైనా



2



# మహారాష్ట్రలో..జల ప్రలయం


- పుణే జిల్లాలో విరిగిపడిన కొండచరియలు
- ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి
- శిథిలాల్లో చిక్కుకున్న మరో 30 మంది
- ముంబైలో వర్ష సంబంధిత ఘటనల్లో 8 మంది మృతి
- ముంబైపుణే ఎక్స్‌ప్రెస్‌వే, హైవేపై పూర్తిగా నిలిచిపోయిన రాకపోకలు
- ముంబై సహా పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ

2

వారం రోజులుగా ఎడతెగని వానలు

# ఆర్టీజీ కేంద్రం నుంచి ఇక 24 గంటల సేవలు

## ప్రజా సమస్యలపై రియల్ టైమ్‌లో స్పందించాలని అధికారులకు ఆదేశం



ఇండియా-కొరియా స్టార్టప్ కారిడార్ ఏర్పాటుకు ప్రతిపాదన

- ఆర్టీఐహెచ్‌లో ప్రత్యేక కొరియా డెస్క్, 'పిసి బే' ఏర్పాటు
- విదేశీ స్టార్టప్‌లకు సాఫ్ట్ ల్యాండింగ్ కల్పిస్తామని హామీ
- విద్యుత్ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- దక్షిణ కొరియాలో రాష్ట్ర ఐటీ మంత్రి లోకేష్

అమరావతి

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలపై రియల్ టైమ్‌లోనే స్పందన ఉండాలని, ప్రభుత్వ సేవల్లో వేగాన్ని పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఐదు రోజుల జిల్లాల పర్యటన ముగించుకుని అమరావతికి చేరుకున్న ఆయన, సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) కేంద్రంలో ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. పురపాలక, పంచాయతీరాజ్, హోం, ఎక్సైజ్ వంటి కీలక శాఖల పనితీరు, ప్రజా సేవల్లో నాణ్యతపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. వేగంగా స్పందించగలిగితేనే పౌరులకు మెరుగైన సేవలు అందించగలమని, పాలనలో జవాబుదారీతనం పెరుగుతుందని ఆయన అన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రం నుంచి ప్రజలకు వాస్తవ సమయంలోనే స్పందన అందాలని చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ సముద్ర తీరంలో బోటు మునిగి మత్స్యకారులు గల్లంతైన ఘటనను ఉదాహరణగా చూపుతూ, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వివిధ ప్రభుత్వ విభాగాలు

-మిగతా 2 లో




# అగ్నివీరుల రిటెన్షన్ పరిమితి పెంపు!

- 25% నుంచి 50--75% రిటెన్షన్‌కు ప్రతిపాదన
- అగ్నివీరుల కొనసాగింపునకు దళాల మొగ్గు
- శాశ్వత నియామకాల పెంపుపై సమీక్ష
- డీఎంఏతో ప్రతిపాదనలపై చర్చలు
- తొలి బ్యాచ్‌కు ఏడాది చివర్లో సేవల ముగింపు

న్యూఢిల్లీ,

నాలుగేండ్ల సర్వీస్ ముగిసిన తర్వాత కూడా అగ్నివీర్లను పెద్ద సంఖ్యలో కొనసాగించాలని త్రివిధ దళాలు కోరుతున్నాయి. 'అగ్నిపథ్ పథకం'లో ఎంపికైన అగ్నివీర్లను కొనసాగించే అంశంపై భారత సైన్యం కీలక సమీక్ష చేపట్టింది. ప్రస్తుతమున్న 25 శాతం రిటెన్షన్ పరిమితిని 50శాతానికి పెంచాలని ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ కోరుతుండగా, రిటెన్షన్‌ను 75శాతానికి పెంచాలని నౌకాదళం భావిస్తున్నది. ఇందుకు సంబంధించి త్రివిధ దళాలు వేర్వేరుగా తమ ప్రతిపాదనలు సిద్ధం చేయగా, దీనిపై సాధ్యాసాధ్యాల కోసం సాయుధ దళాల్లోని విభాగాలు, మిలిటరీ వ్యవహారాల శాఖ (డీఎంకే) మధ్య మరింత చర్చ జరిగే అవకాశముంది. శిక్షణ పొందిన సిబ్బందిలో ఎక్కువమందిని

-మిగతా 2 లో



# విద్వేషాలు రెచ్చగొడుతున్న రావణ్

- యువతను నిషేధిత మావోయిజం వైపు ప్రేరేపిస్తున్నారు
- అందుకే ఉపా చట్టం కింద అరెస్టు
- రిమాండ్ రిపోర్టులో పోలీసుల వెల్లడి
- ఇప్పట్లో బెయిల్ కష్టమంటున్న న్యాయవాదులు


ఏపీ బ్యూరో

రాష్ట్రంలో నిషేధిత మావోయిస్టు సంస్థల వైపు యువత, విద్యార్థులను ప్రేరేపించేలా యూట్యూబర్ బచ్చలకూరి జోసఫ్ అలియాస్ ప్రశ్న రావణ్ ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు సంచలన ఆరోపణలు చేశారు. తద్వారా వ్యవస్థలు, వ్యక్తుల పట్ల యువత విద్వేషాలు రెచ్చగొడుతున్నట్లు ఆరోపించారు. మావోయిస్టు నేత హిడ్మాను కీర్తిస్తూ తన డిజిటల్ మీడియా ద్వారా పలు ప్రసంగాలు చేసినట్లు ఆయన మొబైల్ ఫోన్ ద్వారా వెల్లడవడంతో ఉపా చట్టం కింద కేసు నమోదు చేసినట్లు గన్నవరం పోలీసులు పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై పవన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు పేర్కొంటూ జనసేన నేత, రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికపాటి శివశంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గన్నవరం పోలీసులు 147, 148, 152, 197,

-మిగతా 2 లో

# మణిపూర్‌లో ఉగ్రదాడి..

**-అస్సాం రైఫిల్స్‌కు చెందిన ఇద్దరు జవాన్లు వీరమరణం**
**-నుంగ్శాంగ్ కాంగ్ ప్రాంతంలో బాంబు దాడులు, కాల్పులు**
**-రెండు గంటలపాటు కొనసాగిన తీవ్ర కాల్పులు, పేలుళ్లు**
**-షాంగ్‌షాక్ బెటాలియన్ సిబ్బంది లక్ష్యంగా దాడి జరిగినట్లు సమాచారం**



**న్యూఢిల్లీ,**
మణిపూర్‌లో ఉగ్రవాదులు మెరుపుదాడికి పాల్పడ్డారు. సోమవారం ఉఖ్రుల్ జిల్లాలో సాయుధులైన ఉగ్రవాదులు బాంబు దాడులు, కాల్పులకు దిగటంతో..అస్సాం రైఫిల్స్‌కు చెందిన ఇద్దరు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. నుంగ్శాంగ్ కాంగ్ ప్రాంతంలో ఈ దాడి జరిగిందని, పలువురు సైనికులు తీవ్రంగా గాయపడ్డారని వార్తలు వెలువడ్డాయి.ఘటనాస్థలంలో దాదాపు రెండు గంటలపాటు తీవ్రమైన కాల్పులు, వరుస పేలుళ్లు కొనసాగాయని స్థానికులు తెలిపారు. ఇరు వర్గాల మధ్య భారీగా కాల్పులు జరుగడం స్థానిక ప్రజల్లో భయాందోళనలు రేపింది. 40 అస్సాం రైఫిల్స్‌కు చెందిన షాంగ్‌షాక్ బెటాలియన్ సిబ్బంది జిల్లా ప్రధాన కార్యాలయానికి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

# పీవోకేలో ఉద్యమం ఉధృతం..

(మొదటి తరువాయి)

విజ్ఞప్తి చేస్తూ జూన్ 9 నాటి లాంగ్‌మార్చ్‌లో చూపిన పట్టుదలను మళ్లీ ప్రదర్శించాలని, తమ కుటుంబాలతో కలిసి మరోసారి పూంచ్ వైపు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని కమిటీ కోరింది. పోలీసుల కాల్పులు జరిగినప్పటికీ రాష్ట్ర బలగాలను ఎదిరించి, నిర్బంధించిన తమ సోదరులను విడిపించుకొని ఇటీవల చరిత్ర సృష్టించిన మీర్‌పూర్ డివిజన్ మహిళల ధైర్యాన్ని కొనియాడింది.

# మాకు భారత్ ఉంది.

(మొదటి తరువాయి)

ఉన్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా పలువురు నేతలు ఇజ్రాయెల్‌కు తమ మద్దతు తెలుపుతున్నారని నెతన్యాహు పేర్కొన్నారు. గతంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌తో జరిపిన దౌత్యపరమైన చర్చలను ఇజ్రాయెల్ నేతలు వ్యతిరేకించడాన్ని జేడీ వాన్స్ తప్పుబడుతూ, ఒకవేళ తానే గనుక ఇజ్రాయెల్ క్యాబినెట్‌లో ఉంటే, ప్రపంచంలో తనకు మిగిలిన ఏకైక శక్తివంతమైన మిత్రదేశంపై దాడి చేసేవాడిని కాదంటూ వ్యాఖ్యానించారు.

# దక్షిణ పసిఫిక్‌లో బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిన చైనా



బీజింగ్
పసిఫిక్ మహాసముద్రంలో నిర్దేశిత జలాలలో ఉన్న అణు జలాంతర్గామి నుంచి చైనా ఓ క్షిపణిని పరీక్షించింది. దక్షిణ పసిఫిక్‌లో సోమవారం మధ్యాహ్నం 12.01 గంటలకు చైనా నౌకాదళం అణుశక్తితో నడిచే జలాంతర్గామి నుంచి దూర శ్రేణి బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిందని సిన్హువా వార్తా సంస్థ తెలియ జేసింది. అయితే ఈ పరీక్ష వార్షిక సైనిక శిక్షణలో భాగంగానే జరిగిందని, అంతే తప్ప ఏ నిర్దిష్ట లక్ష్యాన్నీ ఉద్దేశించి చేసింది కాదని వివరించింది. పసిఫిక్ మహాసముద్రంలో క్షిపణి పరీక్ష నిర్వహించే ప్రణాళిక గురించి చైనా తనకు ముందుగానే సమాచారం ఇచ్చిందని ఆస్ట్రేలియా చెప్పింది. కాగా చైనా క్షిపణి పరీక్షపై ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జపాన్ విమర్శలు కురిపించాయి.

# గాజాలో హమాస్ పాలన ముగింపు

**-పౌర పాలనకు మార్గం సుగమం**



**న్యూఢిల్లీ**
యుద్ధంతో అతలాకుతలమైన గాజాలో తన 20 ఏండ్ల పాలనకు ముగింపు పలుకుతూ హమాస్ సోమవారం తన అత్యవసర పాలక మండలిని రద్దు చేసింది. 2007లో గాజాలో హమాస్ పాలన మొదలైంది. హమాస్ తాజా చర్యతో గాజా ప్రాంతంలో పౌర పాలనను అమలు చేయడానికి ఏర్పాటైన గాజా జాతీయ పరిపాలనా కమిటీ(ఎన్‌సీఏజీ)కి మార్గం సుగమం చేస్తున్నది. ఎన్‌సీఏపీ పర్యవేక్షణ బాధ్యతను బోర్డ్ ఆఫ్ పీస్(బీవోపీ) నిర్వహిస్తుంది. ఇది అధ్యక్షుడు ట్రంప్ నాయకత్వంలోని ఒక అంతర్జాతీయ కూటమి.గాజాలో రోజువారీ పరిపాలన నుంచి తాము వైదొలగడానికి సిద్ధంగా ఉన్నట్లు తీవ్రవాద గ్రూపు హమాస్ ఇదివరకే ప్రకటించింది. నిరాయుధీకరణ సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. జాతీయ కమిటీ తన బాధ్యతలను స్వీకరించే వరకు ఆ కమిటీ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు జాతీయ స్థాయిలో ఆమోదయోగ్యమైన వ్యక్తిని నియమించాలని హమాస్ నిర్ణయించినట్లు ఆ గ్రూపు ప్రతినిధిని ఉటంకిస్తూ ఏఎఫ్‌పీ వార్తా సంస్థ తెలిపింది.

# కొరియాలో లోకేష్ దూకుడు

**- ఆర్టీఐహెచ్‌లో ప్రత్యేక కొరియా డెస్క్, 'పిసి బే' ఏర్పాటు**
**-విదేశీ స్టార్టప్‌లకు సాఫ్ట్ ల్యాండింగ్ కల్పిస్తామని హామీ**
**- విద్యుత్ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి**
**- దక్షిణ కొరియాలో రాష్ట్ర ఐటీ మంత్రి లోకేష్**



**అమరావతి:**
ఆంధ్రప్రదేశ్‌కు సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడులు ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దక్షిణ కొరియాలో కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా సియోల్ సెమీ కండక్టర్స్ వైస్ ప్రెసిడెంట్ తాహేహ్యాంగ్ లీతో సియోల్‌లో భేటీ అయ్యారు.
ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. 2026 నాటికి భారతదేశానికి వచ్చిన మొత్తం విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వచ్చాయని, గత 24 నెలల్లో రాష్ట్రం 24 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించిందని వివరించారు. ఏపీలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ గురించి ఆయన సంస్థ ప్రతినిధులకు వివరించారు.
ఇటీవల ఇండియా సెమీ కండక్టర్స్ మిషన్‌ఆమోదించిన ప్రాజెక్ట్‌లో భాగమైన ఎస్‌బిఎస్‌ఎల్, ఏపీఎస్‌ఎస్ లిమిటెడ్ సంస్థ కొరియన్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుందని తెలిపారు. ఈ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించే దిశగా సియోల్ సెమీ కండక్టర్స్ సంస్థ శ్రీసిటీ లేదా దాని పరిసర ప్రాంతాల్లో డిస్‌ప్లే ఫ్యాబ్ ఏర్పాటు చేయాలని లోకేష్ ఆహ్వానించారు. శ్రీసిటీ పరిశ్రమలకు అనుకూల వాతావరణం, మెరుగైన మౌలిక వసతులు, అంతర్జాతీయ కనెక్టివిటీ కలిగిన కేంద్రంగా ఎదుగుతోందని, డిస్‌ప్లే తయారీ రంగానికి ఇది అత్యంత అనువైన ప్రదేశమని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనను సంస్థ ప్రతినిధులు సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో దక్షిణ కొరియాలో పర్యటిస్తున్న రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.. సియోల్‌లోని హ్యోసంగ్ హెవీ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో పవర్ సిస్టమ్స్ పీజీ ప్రెసిడెంట్ యోకోటా తకేషితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పారిశ్రామిక రంగం వేగంగా విస్తరిస్తుండటంతో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి భారీ స్థాయిలో పెట్టుబడులు అవసరమవుతున్నాయని వివరించారు. పారిశ్రామిక, విద్యుత్ ప్రాజెక్టుల విస్తరణతో స్విచ్ గేర్లు, ట్రాన్స్‌మిషన్ పరికరాలు, ఇతర విద్యుత్ సామాగ్రికి రాష్ట్రంలో భారీ డిమాండ్ ఉందని లోకేష్ తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని తిరుపతి లేదా శ్రీసిటీ సమీపంలో విద్యుత్ పరికరాల తయారీ లేదా అసెంబ్లింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని హ్యోసంగ్ సంస్థను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలకు అనుకూలమైన విధానాలు, అవసరమైన మౌలిక వసతులు, వేగవంతమైన అనుమతులు కల్పించేందుకు కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశం ద్వారా విద్యుత్ పరికరాల తయారీ రంగంలో ఏపీకి కొత్త పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి.
ఈ పర్యటనలో భాగంగా ఏపీని ఆవిష్కరణలు, తయారీ రంగంలో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. 'ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త' నినాదంతో రాబోయే ఐదేళ్లలో 20 వేల స్టార్టప్‌లను ప్రోత్సహించి, తద్వారా లక్ష ఉద్యోగాలు సృష్టించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని లోకేష్ స్పష్టం చేశారు. సియోల్ బిజినెస్ ఏజెన్సీ (ఎస్‌బిఏ) ఆధ్వర్యంలో కొరియన్ టెక్ స్టార్టప్ వ్యవస్థాపకులతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు.

**కొరియన్ స్టార్టప్‌లకు రెడ్ కార్పెట్**

ఏపీలో ఆవిష్కరణలకు వెన్నుముకగా ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) గురించి మంత్రి లోకేష్ కొరియన్ పారిశ్రామికవేత్తలకు వివరించారు. అమరావతిని ప్రధాన కేంద్రంగా చేసుకుని విశాఖపట్నం, తిరుపతి, అనంతపురం వంటి నగరాల్లో ప్రాంతీయ కేంద్రాలతో ఈ హబ్ పనిచేస్తోందని తెలిపారు. టాటా, ఎల్ అండ్ టీ, జీఎంఆర్, అదానీ వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో దీనిని ప్రపంచ స్థాయి ఇన్నోవేషన్ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఆలోచన రూపకల్పన (స్పార్క్), ఇంక్యుబేషన్ (క్యాటలిస్ట్) వంటి కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని కొరియన్ స్టార్టప్‌లను ఆయన ఆహ్వానించారు. ఇప్పటికే ఈ వేదిక ద్వారా 2,500కు పైగా స్టార్టప్‌లకు, 5,200 మందికి పైగా పారిశ్రామికవేత్తలకు మద్దతు అందించినట్లు గుర్తుచేశారు. ఏపీ ఇన్నోవేషన్ ఁ స్టార్టప్ పాలసీ 2024-29 కింద స్టార్టప్‌లకు అందిస్తున్న ఆర్థిక ప్రోత్సాహకాలను లోకేష్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. రూ. 22 కోట్ల ఆర్టీఐహెచ్-ఎన్‌ఎస్‌టీడీబీ సీడ్ ఫండ్, రూ. 20 కోట్ల వరకు ఎఫ్ఐఎఫ్ సీడ్ ఈక్విటీ, వర్కింగ్ క్యాపిటల్ కోసం క్రెడిట్-గ్యారెంటీ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.
సిడ్బీ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన కొత్త డీప్-టెక్ వెంచర్ ఫండ్ ద్వారా ఏఐ, క్వాంటం వంటి అధునాతన రంగాల్లోని స్టార్టప్‌లకు మరింత ఉత్తేజమిస్తామని హామీ ఇచ్చారు. ఇండియా-కొరియా మధ్య ఒక ప్రత్యేక స్టార్టప్ కారిడార్ ఏర్పాటుకు కలిసి పనిచేద్దామని, దీని కోసం ఆర్టీఐహెచ్‌లో ప్రత్యేకంగా కొరియా డెస్క్ సాఫ్ట్-ల్యాండింగ్ 'పిసి బే' ఏర్పాటు చేస్తామని ప్రతిపాదించారు.

# మహారాష్ట్రలో.. జల ప్రలయం

**- వారం రోజులుగా ఎడతెగని వానలు**
**- పుణే జిల్లాలో విరిగిపడిన కొండచరియలు**
**- ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి**
**- శిథిలాల్లో చిక్కుకున్న మరో 30 మంది**
**- ముంబైలో వర్ష సంబంధిత ఘటనల్లో 8 మంది మృతి**
**- ముంబైపుణే ఎక్స్‌ప్రెస్‌వే, హైవేపై పూర్తిగా నిలిచిపోయిన రాకపోకలు**
**- ముంబై సహా పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ**



**ముంబై,**
మహారాష్ట్రలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాలు పెను విషాదాన్ని సృష్టించాయి. పుణే జిల్లాలో సోమవారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడటంతో పలు ఇళ్లు శిథిలాల కింద కూరుకుపోయాయి. ఈ ఘోర దుర్ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మరోవైపు, ఈ విపత్తు కారణంగా ముంబైపుణే మధ్య రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించింది. భారీ వర్షాల నేపథ్యంలో ముంబై నగరానికి భారత వాతావరణ శాఖ (ఐఎండీ) 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. విరిగిపడిన కొండ చరియలు పుణే జిల్లాలోని మావల్ తహసీల్ పరిధిలోని పటాన్ గ్రామంలో సోమవారం తెల్లవారుజామున 4:25 గంటల సమయంలో కొండ చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో సుమారు ఐదు ఇళ్లు శిథిలాల కింద సమాధి అయ్యాయి. ప్రమాద సమయంలో నిద్రలో ఉన్న నందు టికోసే (60), మౌళి టికోసే (30), అనితా టికోసే (55) అనే ముగ్గురు కుటుంబ సభ్యులు మరణించారు. 30 నుంచి 35 మంది శిథిలాల కింద చిక్కుకున్నట్లు భావిస్తుండగా, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భారీ వర్షాల కారణంగా గ్రామంలో మూ డు వేర్వేరు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయని, ఒక ఘటనలో ఇల్లు కూలి ముగ్గురు మరణించారని డీఎస్పీ గజానన్ టోంపే తెలిపారు. స్తంభించిన రవాణా కొండచరియలు విరిగిపడటంతో ముంబైపుణే ఎక్స్‌ప్రెస్‌వే, పాత ముంబైపుణే హైవేపై వాహనాల రాకపోకలను అధికారులు పూర్తిగా నిలిపివేశారు. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఈ మార్గాల్లో ప్రయాణించవద్దని ప్రజలకు సూచించారు. ప్రతికూల వాతావరణ దృష్ట్యా అనవసర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని పోలీసులు హెచ్చరిక జారీ చేశారు. రెండు నెలల క్రితమే ప్రారంభమైన 13 కిలోమీటర్ల ముంబైపుణే మిస్సింగ్ లింక్ మార్గంలో కూడా రాకపోకలు ప్రభావితమయ్యాయి.
ముంబైలో జనజీవనం అస్తవ్యస్తం.. మరోవైపు, భారీ వర్షాలతో ముంబై నగరం అతలాకుతలమవుతోంది. ముంబై, థానే, రాయ్‌గఢ్ జిల్లాలకు ఐఎండీ 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. అత్యంత భారీ వర్షాలు, గంటకు 6070 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని హెచ్చరించింది. బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) కూడా హెచ్చరికలు జారీ చేసింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# సురక్షిత ఏపీ లక్ష్యంగా పోలీసింగ్

(మొదటి తరువాయి)

కుల-ఫ్యాక్షన్ ఘర్షణల నివారణ, మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాలు, సోషల్ మీడియా దుష్ప్రచారాల నియంత్రణ తదితర అంశాలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించేందుకు డ్రోన్ నిఘా, ఇంటెలిజెన్స్ ఆధారిత చర్యలు విజయవంతంగా అమలవుతున్నాయని, 29,839 ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయించడంతో పాటు మాదకద్రవ్యాల కేసుల్లో 131 మందిని నిర్బంధించి రూ.10.18 కోట్ల విలువైన ఆస్తులను స్తంభింపజేసినట్లు తెలిపారు. మహిళల భద్రత కోసం 'శక్తి' యాప్, శక్తి బృందాల ద్వారా మంచి ఫలితాలు సాధించామని, ఆపరేషన్ ట్రేస్ ద్వారా 9,007 మంది గల్లంతైన మహిళలు, బాలికలను గుర్తించి కుటుంబాలకు అప్పగించినట్లు వెల్లడించారు. అమరావతిలో రాజకీయ పర్యటనలకు ప్రామాణిక విధానాలు రూపొందించడం, భూవివాదాల పరిష్కారం, సైబర్ నేరాలపై కఠిన చర్యలు, పోలీసు-ప్రాసిక్యూషన్ సమన్వయం మరింత బలోపేతం చేయాలని హోంమంత్రి సూచించారు. అదే సమయంలో రాజ్యాంగం కల్పించిన భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు ఎలాంటి భంగం కలగకుండా చట్టబద్ధంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత, సురక్షిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ (డీజీపీ) హరీశ్ కుమార్ గుప్తా, అడిషనల్ డీజీపీలు, పోలీసు రేంజ్ ఐజీలు, డీఐజీలు, జిల్లా ఎస్పీలు, పోలీసు కమిషనర్లు, ప్రత్యేక విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీజీ కేంద్రం నుంచి ఇక 24 గంటల సేవలు

(మొదటి తరువాయి)

ఎంత తక్షణమే సమన్వయంతో స్పందించవచ్చనేదే కీలకమని అన్నారు.
ప్రభుత్వ యంత్రాంగం మధ్య సమన్వయం కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఆధ్వర్యంలో తరచూ మల్టీ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేషన్ సమావేశాలు జరగాలని సూచించారు. ఆర్టీజీ కేంద్రం 24 గంటలూ ప్రజలకు సేవలందించేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. "ఏఐ మేథోలాజీ ద్వారా చిత్తూరు జిల్లాలో సంతృప్తి స్థాయి నమోదు చేస్తున్నాం. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయడం వల్ల ప్రజాభిప్రాయం నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. నియోజకవర్గ స్థాయిలో 'లాస్ట్ మైల్ గవర్నెన్స్' ప్రజలకు అందాలి. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాపాలనలో పొలిటికల్ మేనేజ్‌మెంట్, బ్యూరోక్రాటిక్ యాక్షన్ సమపాళ్లలో ఉండాలి," అని ముఖ్యమంత్రి విశ్లేషించారు.
పీజీఆర్ఎస్ పరిష్కారానికి యాక్షన్ ప్లాన్
పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సీఎం చంద్రబాబు గట్టిగా ఆదేశించారు. వివిధ కేటగిరీలు, శాఖలకు చెందిన పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ఒక పక్కా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఆర్థిక, ఆర్థికేతర అంశాలుగా విభజించి, ప్రాధాన్యతా క్రమంలో పరిష్కారం చూపాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించేలా కలెక్టర్లు, ఉన్నతాధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు.
పట్టణాల్లో 'జీరో వేస్ట్' లక్ష్యం
రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పేరుకుపోయిన 23 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రాబోయే మూడు నెలల్లోగా యుద్ధప్రాతిపదికన తొలగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో 'జీరో వేస్ట్' సాధించడమే మన లక్ష్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బృహత్కార్యంలో ప్రజాప్రతినిధులు కూడా భాగస్వాములై శ్రద్ధ పెట్టాలని కోరారు. క్షేత్రస్థాయిలో తాగునీరు, వృధాల సేకరణకు స్వచ్ఛ రథాలు, ఇంటింటికీ చెత్త సేకరణ వంటి కార్యక్రమాలపై నిర్దిష్ట ప్రామాణిక కార్యాచరణ విధానం జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.
గంజాయిపై ఉక్కుపాదం.. భద్రతకు పెద్దపీట
రాష్ట్రంలో గంజాయి మూలాలను పూర్తిగా నియంత్రించాలని, వాటిపై ఉక్కుపాదం మోపాలని హోం శాఖ అధికారులకు సీఎం నిర్దేశించారు. కేంద్ర ప్రభుత్వం 'డ్రగ్ ఫ్రీ కంట్రీ' లక్ష్యంతో పనిచేస్తోందని, దానికి అనుగుణంగా రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. గంజాయి నిర్మూలనపై తీసుకుంటున్న చర్యల సమాచారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అదే సమయంలో మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాలని, వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు.

# అగ్నివీరుల రిటెన్షన్ పరిమితి పెంపు!

(మొదటి తరువాయి)

కొనసాగించటం ద్వారా ఆధునిక వ్యవస్థలు, సాంకేతిక పరిజ్ఞానం, కొత్త తరహా యుద్ధ వ్యూహాలపై అనుభవం ఉన్న సైనికుల సంఖ్యను పెంచుకోవచ్చునని త్రివిధ దళాలు భావిస్తున్నాయి. 2023లో శిక్షణ ప్రారంభించిన తొలి బ్యాచ్ అగ్నివీరులు ఈ ఏడాది చివరలో తమ నాలుగేండ్ల సర్వీస్‌ను పూర్తిచేసుకోనున్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం ప్రకారం, అగ్నివీరులలో ప్రతి బ్యాచ్‌లో కేవలం 25శాతం మందిని మాత్రమే శాశ్వత సర్వీస్‌కు ఎంపికచేస్తారు. ప్రతిభ, వైద్య అర్హతలు, సంస్థాగత అవసరాల ఆధారంగా ఈ ఎంపిక ఉంటుంది

# విద్వేషాలు రెచ్చగొడుతున్న రావణ్

(మొదటి తరువాయి)

197(1డి), 353(1బి) బీఎన్ఎస్ సెక్షన్లతో పాటు 1967 ఉపా చట్టం సెక్షన్ 39 కింద కేసు నమోదు చేసి ఆదివారం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. జుడీషియల్ రిమాండ్ కోసం మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 14 రోజుల జుడీషియల్ కస్టడీకి నెల్లూరు జైలుకు తరలించారు. ఉపా చట్టం కింద కేసు కావడంతో ఇప్పట్లో రావణ్‌కు బెయిల్ రావడం కష్టమేనని న్యాయవాదులు చెబుతున్నారు.
ఐదోసారి ఉపా..
వరుస కేసుల్లో బెయిల్ రావడం.. అంతకు ముందు రోజే పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ విలేకరుల సమావేశం నిర్వహించి ప్రశ్న రావణ్, సినీనటుడు ప్రకాష్ రాజ్ మధ్య జరిగిన కుట్రపూరిత ఆడియో కాల్ అంటూ సంచలన ప్రకటన చేశారు. ఆ మరుసటి రోజే జనసేన నేత గరికపాటి శివశంకర్ గన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేయగా అరెస్టు చేశారు. ఏపీలో యూట్యూబర్ రావణ్‌పై 9 కేసులు నమోదైనట్లు పోలీసులు పేర్కొన్నారు. ఏలూరులో జరిగిన 'దళిత క్రైస్తవ సమావేశం'లో రెచ్చగొట్టేలా ప్రసంగం చేశారని తెలిపారు. తన పేరును రావణ్‌గా పెట్టుకోవడం కూడా ఇందులో భాగమేనని పోలీసులు తెలిపారు. రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తులపై అవమానకర, అసభ్య వ్యాఖ్యలు చేస్తున్నట్లు పోలీసులు ఆరోపించారు. తన డిజిటల్ మీడియా ద్వారా అతివాదాన్ని ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొనడంతో న్యాయమూర్తి జుడీషియల్ రిమాండ్ విధించారు.

# కాల్ మనీ' ఆరోపణలు రాజకీయమే..

**-ఎంపీ చిన్ని, మంత్రి కొల్లుకు సంబంధం లేదు**

**-బాధితుల ఆవేదన**



విజయవాడ,జూలై 6 (నేటి దర్శిని)
మాజీ ఎంపీ కేశినేని నాని రాసిన లేఖలో చేసిన 'కాల్ మనీ' ఆరోపణలను ఖండిస్తూ బాధితులు సోమవారం మీడియా ముందుకు వచ్చారు. యువ పారిశ్రామికవేత్త రాహుల్ హత్య కేసులో నిందితులుగా ఉన్న కోరాడ విజయ్ కుమార్, గాయత్రికి మద్దతుగా మాజీ ఎంపీ కేశినేని నాని లేఖ రాయడం తమను తీవ్రంగా బాధించిందని పేర్కొన్నారు. వాస్తవాలు ప్రజలకు తెలియజేసేందుకే మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బాధితుడు వెనిగండ్ల హర్షవర్ధన్ మాట్లాడుతూ, తమకు కోరాడ విజయ్ కుమార్, గాయత్రిల మధ్య ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివాదం మాత్రమే ఉందని, ఇందులో ఎంపీ కేశినేని చిన్ని, మంత్రి కొల్లు రవీంద్రలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. రాజకీయ కారణాలతోనే వారి పేర్లను ఈ వివాదంలోకి లాగుతున్నారని ఆరోపించారు. తాము ఇవ్వాల్సిన డబ్బు తిరిగి ఇవ్వాలని కోరగా, తమను చంపేస్తామని కోరాడ విజయ్ కుమార్ బెదిరించాడని హర్షవర్ధన్ ఆరోపించారు. ఇప్పటికే తమపై దాడులు చేయించడంతో పాటు రెక్కీలు కూడా నిర్వహిస్తున్నారని చెప్పారు. "రాహుల్‌ను నేనే చంపాను... నువ్వెంత" అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. కోరాడ విజయ్ కుమార్, గాయత్రి చెప్పిన మాటలను నమ్మి మాజీ ఎంపీ కేశినేని నాని 'కాల్ మనీ' అంటూ ట్వీట్ చేసి ఉండవచ్చని వ్యాఖ్యానించారు. తాము డబ్బులు కోల్పోయి, ఇప్పుడు తప్పుడు ఆరోపణలు కూడా ఎదుర్కోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు, తన కుటుంబానికి ఎలాంటి హాని జరిగినా అందుకు కోరాడ విజయ్ కుమార్, గాయత్రిలే పూర్తి బాధ్యత వహించాలని మీడియా ముఖంగా ప్రకటించారు. వాస్తవాలను నిష్పక్షపాతంగా విచారించి తమకు న్యాయం చేయాలని అధికారులను కోరారు.

## బాధితుడికి ఎల్ఓసీ అందజేత




భవానిపురం, జూలై 6 (నేటి దర్శిని)
ఎమ్మెల్యే సుజన చౌదరి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఎల్ఓసీని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్,40 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పీవీ చిన సుబ్బయ్య, టీడీపీ నాయకులు మన్నం నారాయణ, బీజేపీ నాయకులు దుర్బేసుల హుస్సేన్ కలిసి అందజేశారు. 40 వ డివిజన్ , భవానీపురం కు చెందిన మహమ్మద్ ఖాలీద్ అహ్మద్ (59) నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు అతనికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 2 లక్షల 55 వేల ఎల్ఓసీని బాధితుడికు అందజేశారు. త్వరితగతిన స్పందించి ఎల్ఓసీని అందజేయడంతో బాధితుడు ఎమ్మెల్యే సుజనాకు కృతజ్ఞతలు తెలిపారు

## టాటా మ్యాజిక్‌ను ఢీకొన్న కారు

**పలువురు మహిళలకు గాయాలు**




కంకిపాడు, జూలై 6 (నేటి దర్శిని)
కంకిపాడు మండలం దావులూరు టోల్‌ప్లాజా వద్ద జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు మహిళలు గాయపడ్డారు. టోల్‌ప్లాజా వద్ద ఆగి ఉన్న టాటా మ్యాజిక్ వ్యాన్‌ను మచిలీపట్నం నుంచి అతివేగంగా వచ్చిన కారు వెనుక నుంచి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో వ్యాన్‌లో ఉన్న పలువురు మహిళలకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న టోల్‌ప్లాజా సిబ్బంది క్షతగాత్రులను టోల్‌ప్లాజా అంబులెన్స్‌లో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కంకిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బాధితుడికి మాజీ సర్పంచ్ ఆర్థిక సాయం



చిట్యాల జూలై 6 (నేటి దర్శిని)
చిట్యాల మండలం వట్టిమర్తి మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల విద్యుత్ స్తంభం పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడిన జాల మనోజ్ను సోమవారం ఆయన పరామర్శించారు. బాధితుడి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 30,000 ల ఆర్థిక సాయాన్ని అందజేసి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన మాజీ సర్పంచ్ను గ్రామస్థులు అభినందించారు.

# ఏటుకూరు భూముల సమస్యకు పరిష్కారానికి కీలక అడుగు

**-పెమ్మసాని చొరవతో 22-ఏ జాబితా నుంచి 5.93 ఎకరాల తొలగింపు**

**-కలెక్టర్ ఉత్తర్వులు.. స్థానికులకు ఊరట**




గుంటూరు, జూలై 6 (నేటి దర్శిని)
ఏళ్లుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న ఏటుకూరు గ్రామ భూముల సమస్యలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గ్రామంలోని సర్వే నెం.74లో ఉన్న 5.93 ఎకరాల భూమిని 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఈ భూములకు సంబంధించిన లావాదేవీలపై ఉన్న అడ్డంకులు తొలగే అవకాశం ఏర్పడింది. ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. స్థానికుల నుంచి వినతులు అందుకున్న అనంతరం రెవెన్యూ, ఎండోమెంట్స్, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులతో పలుమార్లు సమీక్షలు నిర్వహించి, న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తూ పరిష్కారానికి కృషి చేశారు. సంబంధిత శాఖల నివేదికలు, న్యాయపరమైన అంశాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ సర్వే నెం.74లోని 5.93 ఎకరాల భూమిని 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు ఆమోదం తెలిపారు. అయితే ఈ ఉత్తర్వులు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న రివ్యూ పిటిషన్ తుది తీర్పుకు లోబడి అమలులో ఉంటాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో ఎన్నో సంవత్సరాలుగా భూములపై హక్కుల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానిక కుటుంబాలకు గణనీయమైన ఊరట లభించనుంది. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి సహకరించిన ప్రతిపాడు ఎమ్మెల్యే బి. రామాంజనేయులు, జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో పాటు సంబంధిత శాఖల అధికారులకు కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

కాగా ఏటుకూరుకు చెందిన టీడీపీ నేత ఉగ్గిరాల సీతారామయ్య, దేగల ఉదయ్, పోతుల రాము, దాసరి వాసు, నిశ్శంకరావు నవీన్, మక్కే సురేష్,, యర్రంశెట్టి శివ రామ్ కృష్ణ, బుర్రగడ సాయి తదితరులు కూడా కలెక్టర్, ఎమ్మెల్యే రామాంజనేయులును కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ జునోసిస్ దినోత్సవం









రాజమహేంద్రవరం జూలై 6 (నేటి దర్శిని)
ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా సోమవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో ప్రత్యేక విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.ఎస్. రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పబ్లిక్ హెల్త్ డేస్ నోడల్ ఆఫీసర్ డా. బి. శ్రీనివాస్ నాయక్ ప్రొఫెసర్ కమ్యూనిటీ మెడిసిన్ మాట్లాడుతూ జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధుల (జూనోసిస్) నివారణ, నియంత్రణ చర్యలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి అన్నారు . వ్యక్తిగత పరిశుభ్రత, పర్యావరణ పరిశుభ్రత, వన్ హెల్త్ విధానం, జంతు సంక్షేమం, టీకాల ప్రాముఖ్యత, కాటు అనంతర రక్షణ చికిత్స వంటి అంశాలపై అవగాహన కల్పించారు.డా. కె. శివప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో బాటు పెంపుడు జంతు ఆరోగ్యంపై పరిశుభ్రత అవసరమని వివరించారు.కమ్యూనిటీ మెడిసిన్ హెచ్ ఓ డి డా వి వి దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ జునోసిస్ వ్యాధులు నివారణే ముఖ్యం కాబట్టి వీటిపై అత్యంత ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ జూనోసిస్ డే సందర్భంగా ప్రతిఒక్కరూ తమ తమ పెంపుడు జంతువుల ఆరోగ్య పరిరక్షణలో జాగ్రత్త వహించాలని, పెంపుడు జంతువుల వల్ల మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని, అదేవిధముగా జంతువులనుంచి వ్యాప్తిచేందే వ్యాధులపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. జంతుప్రేమికులకు జూనోసిస్ వ్యాధులపట్ల అవగాహన కలిగించి వ్యాధుల వ్యాప్తిని అరికట్టాలని విద్యార్థులకు హితవు పలికారు.అనంతరం కళాశాలలో మూడవ సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులు జూనోసిస్ వ్యాధులపై గోడపత్రిక రూపొందించి, వాటి వ్యాప్తి, లక్షణాలు, నివారణ చర్యలను వివరిస్తూ ప్రదర్శించారు. తదుపరి ప్రిన్సిపాల్ డా. ఎం.ఎస్. రాజు పచ్చజెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో విద్యార్థులు ఈ ఏడాది ప్రపంచ జూనోసిస్ దినోత్సవ థీమ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు.కార్యక్రమం ముగింపులో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది కలిసి మానవహారం ఏర్పాటు చేసి,ప్రతిజ్ఞ చేసి జూనోటిక్ వ్యాధుల నివారణకు తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజె (ఐజెయూ) ఆధ్వర్యంలో ఎంఈఓ కి వినతి...



చిట్యాల జూలై 6 (నేటి దర్శిని)
ప్రైవేటు పాఠశాలలలో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకి 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చే విధంగా జిల్లా విద్యాధికారులు తక్షణమే ఫీజు రాయితీ సర్కులర్ను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం చిట్యాల మండల టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల కేంద్రం ముందు నిరసన తెలియజేశారు. అనంతరం మండల విద్యాధికారి సైదా నాయక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏళ్ల బయన్న, మండల అధ్యక్షుడు మేండే వెంకన్న, ప్రధాన కార్యదర్శి పోకల కరుణాకర్, ఉపాధ్యక్షుడు ఏళ్ల వెంకన్న, సహాయ కార్యదర్శి కూనూరు మధు, గౌరవ సభ్యులు మిర్యాల ప్రకాష్, జిట్ట మల్లేష్, అమరోజు వెంకన్న, చికిలంమెట్ల మెహర్ బాబు, కాలిన శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..

## 6 వేల కోట్లతో పంచాయతీరాజ్ రోడ్లకు టెండర్లు పూర్తి: మంత్రి సీతక్క



ఉమ్మడి వరంగల్ , జూలై 6 (నేటి దర్శిని)
మేడారం అభివృద్ధి పనులు పోట్లా పూర్ లిఫ్ట్ ఇరిగేషన్, నూతన కలెక్టరేట్, హ్యాము రోడ్లు, గోదావరి కరకట్ట పనుల ప్రారంభం, శంకుస్థాపనలు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ములుగు జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, సీఎం పర్యటనకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించే గ్రామీణ రోడ్లకు రూపాయలు 6 వేల కోట్లతో టెండర్లు పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు. ములుగు సమీపంలోని గట్టమ్మ దేవాలయం వద్ద పంచాయతీరాజ్ శాఖకు గుర్తుగా ఏర్పాటుచేసిన పైలాన్ ను సీఎం ఆవిష్కరిస్తారని తెలిపారు. గట్టమ్మ ప్రాంతాన్ని పర్యాటక అభివృద్ధి కేంద్రంగా చేస్తామన్నారు. యూరియా కొరత ఏర్పడకూడదని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు నివారణకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ , అధికారులు పాల్గొన్నారు.

## చిప్పగిరి మండల సర్వేయరుగా నారాయణ నియామకం



చిప్పగిరి మండల సర్వేయరుగా నియమితులైన నారాయణ

చిప్పగిరి (ఆలూరు), జూలై 6 (నేటి దర్శిని) కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గం, చిప్పగిరి మండల సర్వేయరుగా నారాయణ నియమితులయ్యారు. ఇదివరకు ఎమ్మిగనూరులో పనిచేస్తున్న నారాయణను ఉన్నతాధికారులు చిప్పగిరి మండల సర్వేయరుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. గత ఏడాదిగా చిప్పగిరి మండలంలో సర్వేయర్ పోస్టు ఖాళీగా ఉంటోంది. హాలహర్వి మండల సర్వేయరుగా పనిచేస్తున్న భార్గవి గత ఏడాదికాలంగా చిప్పగిరి మండల సర్వేయరుగా ఇంచార్జి బాధ్యతలు నిర్వర్తిస్తూ వచ్చారు. ప్రస్తుతం చిప్పగిరి మండలానికి రెగ్యులర్ సర్వేయరు నియమితులయ్యారు. దీంతో ఎమ్మిగనూరులో సర్వేయరు న పని చేస్తున్న నారాయణను ఉన్నతాధికారులు చిప్పగిరి మండల సర్వేయరుగా నియమించారు. దీంతో ఆయన సోమవారం చిప్పగిరి మండల తహశీల్దారు కార్యాలయంలో సర్వేయరు గా బాధ్యతలు స్వీకరించారు. తహశీల్దారు కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అప్పుడే అఖిల్ అక్కినేని 'లెనిన్' ఓటీటీ రిలీజ్ అప్‌డేట్..

## -ఇంతకీ ఏ ప్లాట్‌ఫాంలోనో తెలుసా.. ?





చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న యాక్టర్లలో ఒకడు టాలీవుడ్ నటుడు అక్కినేని అఖిల్. ఈ సారి ఎలాగైనా హిట్టు కొట్టాలని మేకోవర్ మార్చుకుని లాంగ్ గ్యాప్ తర్వాత 'లెనిన్'గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు అఖిల్. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీ జులై 10న గ్రాండ్‌గా విడుదల కానుంది.ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చిత్రయూనిట్ చెప్పిన మాటలు లెనిన్ గ్రాండ్ సక్సెస్ అవడం పక్కా అని ఫుల్ కాన్ఫిడెన్స్‌తో ఉన్నట్టు చెప్పకనే చెబుతున్నాయి. ఇదిలా ఉంటే సినిమా థియేటర్లలోకి రాకముందే అప్పుడే ఓటీటీ రిలీజ్‌కు సంబంధించిన ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. లెనిన్ పోస్ట్ థియాట్రికల్ రైట్స్‌ను పాపులర్ టెలివిజన్ నెట్‌వర్క్ జీ దక్కించుకుంది. జీ నెట్‌వర్క్ లెనిన్ మూవీ డిజిటల్, శాటిలైట్ రైట్స్‌ను దక్కించుకుంది. థియాట్రికల్ రన్ తర్వాత జీ5లో ప్రీమియర్ కానుంది. అంతేకాదు జీ తెలుగు, జీ సినిమాలులో టెలివిజన్ ప్రీమియర్ కానుంది. ఆయా ప్లాట్‌ఫాంలలో విడుదల తేదీలపై మేకర్స్ థియాట్రికల్ రిలీజ్ తర్వాత క్లారిటీ ఇవ్వనున్నారు. ఈ మూవీని అన్నపూర్ణ స్టూడియోస్‌తోపాటు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై అక్కినేని నాగార్జున, నాగ వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ చిత్రంలో శివాజీ, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన లెనిన్ టైటిల్ గ్లింప్స్ మూవీ విలేజ్ బ్యాక్‌డ్రాప్ నేపథ్యంలో సాగనున్నట్టు హింట్ ఇచ్చేసింది.



బీచ్ ఒడ్డున దీప్తి సునైనా హాట్ స్టిల్స్..

# తొలి భాగంలో తక్కువే కనిపిస్తా




సాయిపల్లవి, రణబీర్‌కపూర్ సీతారాములుగా నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక పానిండియా పౌరాణిక ఇతిహాసం 'రామాయణ'లో రావణుడి భార్య మండోదరిగా కాజల్ అగర్వాల్ నటిస్తున్న విషయం తెలిసిందే. తాను పోషిస్తున్న మండోదరి పాత్ర గురించి తాజా ఇంటర్వ్యూలో కాజల్ మాట్లాడుతూ- 'ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందుతున్నది. మేం ఇప్పటివరకూ తొలి భాగానికి చెందిన షూట్‌ని మాత్రమే పూర్తి చేశాం.ఫస్ట్ పార్ట్‌లో రావణ లంక సన్నివేశాలు తక్కువగా ఉంటాయి. కాబట్టి, నా పాత్ర నిడివి కూడా తక్కువే ఉంటుంది. సెకండ్ పార్ట్‌లో నా పాత్ర చాలా బలంగా ఉంటుంది. ఏదేమైనా ఇలాంటి గొప్ప ప్రాజెక్ట్‌లో భాగం కావడం ఆనందంగా ఉంది. ముఖ్యంగా యశ్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం గొప్ప అనుభవం. రావణ పాత్ర కోసం యశ్ చాలా శ్రమిస్తున్నారు. వృత్తి పట్ల ఆయనకున్న నిబద్ధత చూసి ఆశ్చర్యపోయా' అంటూ చెప్పుకొచ్చింది కాజల్ అగర్వాల్.



# కింగ్ నాగార్జున 100వ సినిమాలోవిలన్‌గా టబూ ..

## -జూలై 10 తర్వాత రానున్న అప్‌డేట్‌పై భారీ ఆసక్తి!



టాలీవుడ్ కింగ్ నాగార్జున కెరీర్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కనున్న 100వ సినిమాపై అభిమానుల్లో రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. ఇటీవల అక్కినేని అఖిల్ నటించిన 'లెనిన్' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న నాగార్జున, తన మైలురాయి చిత్రం కింగ్100 కు సంబంధించిన అధికారిక అప్‌డేట్‌ను జూలై 10, 2026 తర్వాత వెల్లడిస్తానని ప్రకటించారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై సోషల్ మీడియాలో చర్చలు మరింత వేగం పుంజుకున్నాయి. ఇప్పటివరకు చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రాకపోయినా, ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న తాజా వార్తలు అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ టబూ కీలక పాత్రలో కనిపించనున్నట్లు, అంతేకాదు ఆమె ఈసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న ప్రధాన ప్రతినాయక పాత్రను పోషించే అవకాశముందని ప్రచారం జరుగుతోంది.గతంలో నాగార్జున, టబూ కలిసి నటించిన సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీకి ప్రత్యేక అభిమానులు ఉన్నారు. అందుకే ఈసారి కూడా ఇద్దరూ జంటగా కనిపిస్తారని చాలామంది భావించారు. అయితే తాజా ప్రచారం ప్రకారం, టబూ ఈ చిత్రంలో హీరోయిన్‌గా కాకుండా నాగార్జునకు ఎదురుగా నిలిచే ప్రధాన ప్రతినాయకురాలి పాత్రలో నటించనున్నట్లు సమాచారం. ఈ వార్త నిజమైతే, ఇద్దరూ తొలిసారి పూర్తిగా భిన్నమైన పాత్రల్లో తలపడే అవకాశం ఉంటుంది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ధృవీకరణ రాలేదు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, దర్శకుడు రా. కార్తీక్ తెరకెక్కిస్తున్న 'కింగ్100' ఓ ర్యాగ్స్-టు-రిచెస్ డ్రామాగా రూపొందుతోంది. తండ్రి-కూతురు మధ్య సాగే భావోద్వేగ కథ ఈ సినిమాకు ప్రధాన బలంగా ఉండనుందని టాక్. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తుండగా, యువ నటి సుష్మిత భట్ కీలక పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించేందుకు మేకర్స్ ఇప్పటికే పలుమాసాలుగా సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. తన 100వ సినిమా గురించి జూలై 10 తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తానని నాగార్జున స్వయంగా ప్రకటించడంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టైటిల్, నటీనటులు, ఫస్ట్ లుక్, షూటింగ్ అప్‌డేట్స్ వంటి కీలక విషయాలపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.మరోవైపు టబూ పాత్రకు సంబంధించిన వార్తలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి

# హీరో చెప్పిందే ఫైనల్..

## -జెండర్ వివక్షపై కృతి సనన్ సంచలన వ్యాఖ్యలు

సినీ పరిశ్రమ వెలుపల నుంచి చూస్తే గ్లామర్, స్టార్‌డమ్ మాత్రమే కనిపిస్తాయి. కానీ ఆ మెరుపుల వెనుక ఎన్నో అసమానతలు, సవాళ్లు, వివక్ష కూడా ఉంటాయని పలువురు నటీమణులు గతంలో వెల్లడించారు. తాజాగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ కూడా సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొనే జెండర్ వివక్షపై బహిరంగంగా మాట్లాడి చర్చనీయాంశంగా మారారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన కృతి సనన్.. తన కెరీర్ ప్రారంభ దశలో ఎదుర్కొన్న కొన్ని చేదు అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా సినిమా ప్రమోషన్స్ సమయంలో ఓ హీరో తనను కావాలనే పక్కన పెట్టేందుకు ప్రయత్నించాడని, తాను ఏ ప్రమోషనల్ ఈవెంట్‌కు హాజరుకావాలో కూడా ఆయనే నిర్ణయించాలనుకున్నాడని తెలిపారు.అలాంటి పరిస్థితి తనకు తీవ్ర అవమానంగా అనిపించిందని, నా అవసరం లేదనుకుంటే మీరు ఒక్కరే సినిమా ప్రమోట్ చేసుకోండి అని చెప్పి తాను వెనక్కి తగ్గినట్లు వెల్లడించారు. సినిమా సెట్స్‌లో కూడా మహిళా నటీమణులకు, పురుష నటులకు ఇచ్చే ప్రాధాన్యంలో స్పష్టమైన తేడా కనిపించేదని కృతి అన్నారు. హీరోలకు పెద్ద వానిటీ వాన్లు, విశాలమైన గదులు, లగ్జరీ కార్లు ఏర్పాటు చేస్తే.. హీరోయిన్లకు మాత్రం చిన్న గదులు, సాధారణ వాహనాలు కేటాయించేవారని చెప్పారు. తనకు గదుల పరిమాణం లేదా కార్లపై ఆసక్తి లేదని, కానీ అలాంటి తేడాలు మహిళలను తక్కువగా చూసే భావనను కలిగిస్తాయని ఆమె వ్యాఖ్యానించారు. సీనియర్ హీరోల విషయంలో కొన్ని ప్రత్యేక ఏర్పాట్లు సహజమేనని అంగీకరించిన కృతి.. కొత్తగా వచ్చిన హీరోల విషయంలో కూడా అదే పరిస్థితి కొనసాగుతుందని చెప్పారు. అసిస్టెంట్ డైరెక్టర్లు హీరో సమయాన్ని దృష్టిలో పెట్టుకుని హీరోయిన్లను గంటల ముందే సెట్స్‌కు పిలిచి వేచి ఉండేలా చేసేవారని ఆమె విమర్శించారు. తాను నటనలో ప్రొఫెషనల్ ట్రైనింగ్ తీసుకోకపోవడంతో పాత్ర గురించి దర్శకులను ప్రశ్నిస్తే లేదా ఏదైనా సూచన చేస్తే.. నువ్వు ఎక్కువగా ఆలోచిస్తున్నావ్ అంటూ తన మాటలను పట్టించుకునేవారు కాదని కృతి తెలిపారు. అయితే అదే విషయాన్ని ఓ పురుష నటుడు చెబితే వెంటనే అంగీకరించి, అతని సూచనకు ప్రాధాన్యం ఇచ్చేవారని ఆమె పేర్కొన్నారు. మహిళలు అభిప్రాయం చెబితే దాన్ని అతిగా చూస్తారని, పురుషులు మాట్లాడితే మాత్రం దాన్ని వారి కమిట్‌మెంట్‌గా భావిస్తారని ఆమె విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో మౌనంగా ఉండడం కంటే, సమాన గౌరవం కోసం గొంతు విప్పడం అవసరమని కృతి సనన్ అభిప్రాయపడ్డారు. కార్యాలయంలో గానీ, సినిమా సెట్స్‌లో గానీ మహిళలకు సమాన అవకాశాలు, గౌరవం దక్కాలని ఆమె కోరారు.

# పవన్ ఫ్యాన్స్‌కు బర్త్‌డే ట్రీట్.. మళ్లీ థియేటర్లలోకి 'పంజా'




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు బర్త్‌డే సందర్భంగా ప్రత్యేక కానుక సిద్ధమైంది. దర్శకుడు విష్ణువర్ధన్ తెరకెక్కించిన స్టైలిష్ యాక్షన్ చిత్రం 'పంజా' సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మళ్లీ థియేటర్లలో రీ-రిలీజ్ కానుంది. 2011లో విడుదలైన ఈ చిత్రం అప్పట్లో ఆశించిన విజయాన్ని అందుకోకపోయినా, తర్వాత కల్ట్ ఫాలోయింగ్ సంపాదించింది. పవన్ స్టైలిష్ లుక్, యాక్షన్ సన్నివేశాలు, సంగీతం ఈ చిత్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయి. ఇప్పటికే పలువురు స్టార్ హీరోల చిత్రాల రీ-రిలీజ్‌లు విజయవంతం కావడంతో, 'పంజా' కూడా మంచి స్పందన అందుకుంటుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


Published and Owned by Katta Hima Pavani Published 19-8-35A,6th Lane, Old Raja Rajeshwaripeta, Vijayawada, Krishna, Andhrapradesh-520001 Printed at Neti Darshini Publications H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505, Editor: Katta Hima Pavani, PRGI NO: APTEL/26/A5450